## విద్యార్థులకు కొన్ని సూచనలు :-

1. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యితర పెద్దలయందు విధేయత కలిగివుండాలి.
2. నేర్చుకునే పాఠాలు అర్థమయ్యే వరకు ఎన్నిసార్లైనా అడిగి తెలుసుకునే విధానము అలవాటు చేసుకోవాలి.
3. గొప్పవారంతా మామూలుగానే పుట్టి వారి కృషితో పెద్దవారైనారు. కష్టపడి కృషిచేసి అన్నీ తెలుసుకొని సాధించాలి.
4. శ్రద్ధగా మనసు పెట్టి ఒక గంట చదివినా చాలు, మనసు పెట్టకుండా, శ్రద్ధ లేకుండా ఎన్ని గంటలు చదివినా వృధానే అవుతుంది.
5. ఈ రోజు పనిని రేపటికి వాయిదా వేయకూడదు. ఈ రోజు పనిని వీలైతే యిప్పుడే వెంటనే చేయాలి.
6. అనుభవముతో కూడిన ప్రాక్టీసు మాత్రమే మనిషిని ఉత్తమునిగా చేస్తుంది. తెలిసిన మంచి విషయాలన్నింటిని ఆచరణలోనికి తీసుకురావాలి.
7. మనిషి బుద్ధికి గొప్పశక్తి కలదు. మనసు పెడితే అన్నింటిని చక్కగా నేర్చుకోవచ్చును.
8. వికలాంగులు, పెద్దవారిపై దయకలిగి ఉండాలి.
9. విద్యార్థి దశ ఒక బంగారు దశ. ఈ దశలో అనేక డిగ్రీలనే ఆభరణాలను తయారు చేసుకోవాలి.
10. సత్యధర్మ జీవితం షిరిడిసాయిని చేరుస్తుంది.
11. పరోపకారానికి మించిన పరమమంత్రము లేదు.

అమ్ముల షిరిడి సాయి తత్వ బోధామృతం-1వ భాగము, పేజి 317 : పాయింట్ 2322



ఈ ప్రపంచంలో తల్లితండ్రులను మించి,
పిల్లలను ప్రేమించువారు
ఎవ్వరూ ఉండరు.



